ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



ఆదివారం 23
జూన్ 2024 , పేజీలు 06


# మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా మహిళాశక్తి ద్వారా కృషి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 22, సూర్య మేజర్ న్యూస్ :**

మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా శక్తి ద్వారా కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్తో కలిసి జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సి.డి.పి.ఓ.లు, ఎ.పి.ఎం.లతో మహిళా శక్తి పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా అనేక అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని తెలిపారు. మహిళా శక్తి పథకంలో మైక్రో ఎంటర్ప్రైజెస్ విభాగంలో 5 వేల 684 మందికి 64 కోట్ల 73 లక్షల రూపాయలు, స్టిచ్చింగ్ సెంటర్ల విభాగంలో 618 మందికి 2 కోట్ల 35 లక్షల రూపాయలు, పాడి పశువుల విభాగంలో 500 మందికి 4 కోట్ల 50 లక్షల రూపాయలు, బ్యాక్యార్డ్ పౌల్ట్రి విభాగంలో 2 వేల మందికి 3 కోట్ల రూపాయలు, పౌల్ట్రీ మదర్ యూనిట్ల విభాగంలో 16 మందికి 46 లక్షల రూపాయలు, మొబైల్ ఫిషరీ రిటైల్ ఔట్లెట్ విభాగంలో 5 మందికి 10 లక్షల రూపాయలు, మిల్క్ పార్లర్ల విభాగంలో ఒక్కరికి 1 లక్షా 90 వేల రూపాయలు, ఎం.సి.ఎం.ఎస్.సి. (మీ-సేవ) విభాగంలో 20 మందికి 50 లక్షల రూపాయలు, ఈవెంట్ మేనేజ్మెంట్ విభాగంలో 21 మందికి 31 లక్షల రూపాయలు, ఎం.ఎస్. క్యాంటీన్ల విభాగంలో 40 మందికి 1 కోటి రూపాయలు, ప్లాస్టిక్ వేస్టేజ్ మేనేజ్మెంట్ యూనిట్ విభాగంలో 10 మందికి 8 లక్షల రూపాయలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల విభాగంలో 200 మందికి 4 కోట్ల రూపాయలుగా కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 16 మండలాలలో నిర్దేశించిన కార్యచరణ ప్రకారం లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని,





పథకానికి సంబంధించి పూర్తి వివరాలను పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. పథకంలోని విభాగాలను సద్వినియోగం చేసుకునేందుకు ఆసక్తి గల వారికి విభాగాల పూర్తి వివరాలను తెలియజేస్తూ శిక్షణ అందించాలని, మండల పరిధిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పథకం లక్ష్యసాధనను బాధ్యతగా తీసుకోవాలని, ఎ.పి.ఎం.లు బ్యాంక్ లింకేజీ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా అభివృద్ధికి

## సమిష్టిగా కృషి చేస్తున్నాం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాను అన్ని రంగాలలో ముందు ఉంచడంతో పాటు ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధి కొరకు సమిష్టిగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుదీకరణ, పాఠశాలల భవనాల మరమ్మత్తులు, బాలికలకు ప్రత్యేక మూత్రశాలలు ఏర్పాటు చేయడంతో పాటు బడిబాట కార్యక్రమం ద్వారా బడి బయట ఉన్న పిల్లలతో పాటు మధ్యలో బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలలకు తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, ఆరోగ్యం దిశగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ దిశగా మాత్రల పంపిణీ తో పాటు జిల్లా లోని మారుమూల ప్రాంతాలలో.. **తరువాయి..2లో**

### గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

## అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి జూన్ 22, సూర్య మేజర్ న్యూస్**

కొత్త మద్దిపడగ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ ఇచ్చారు.శనివారం కడెం మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. గతంలో కడెం మండలంలోని మైసంపేట్, రాంపూర్ గ్రామాలను పునరావాసం కింద తరలించగా ప్రజలకు కల్పించినటువంటి సౌకర్యాలను ఆమె పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పునరాలవాసిత ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యల్ని కలెక్టర్ దృష్టికి తీసుకోవచ్చారు. నష్టపరిహారం కింద ప్రజలకు అందించిన సాగు భూమిని సాగుకు యోగ్యంగా చదునుగా మార్చాలని అధికారులను ఆదేశించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటాలని సూచించారు. ఖాళీ చేసిన గ్రామాలలోనీ పాఠశాలలను ఇక్కడికి తరలించాలని అధికారులను ఆదేశించారు. మహిళల జీవనోపాధికై అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. మురుగు కాలువలకు పైకప్పును



ఏర్పాటు చేయాలాన్నారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అటవీ శాఖ అధికారి ప్రసాద్,ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ సుజాత, ఎంపిడిఓ అరుణ,గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో కంపు కొడుతున్న 18వ వార్డ్ కాంట్రాక్టర్ బస్తి
### - రోడ్డెక్కి పారుతున్న మురుగు కాలువలు
### - పట్టించుకోని వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు

**బెల్లంపల్లి, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి బజార్ ఏరియాలో నడిబొడ్డున ఉన్న కాంట్రాక్టర్ బస్తి ఒక డంప్ యాడులా తయారయింది. దాదాపు సంవత్సరం క్రితం నడిరోడ్డు మీద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రిపేర్ అని చెప్పి రోడ్డు అస్తవ్యస్తంగా తవ్వి వదిలేసిన మున్సిపాలిటీ వారు దాని వలన కనీసం బస్తిలోకి అత్యవసర పరిస్థితిలో ఆంబులెన్స్ లేదా ఆటో కూడా రావడం లేదు అంబులెన్స్ రాక అత్యవసర పరిస్థితిలో బస్తివాసులు చనిపోతున్న పట్టించుకోని కౌన్సిలర్. మీ స్వలాభం కోసం పనిచేయడం కాకుండా బస్తీ వాసులకు ఉపయోగపడే విధంగా పనిచేయగలరని బస్తివాసులు కోరుచున్నాము అన్నారు. రానున్నది వర్షాకాలం బస్తి ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని పనులు తొందరగా అయ్యేవిధంగా చూడగలరని, బెల్లంపల్లి మున్సిపాలిటీలో కమిషనర్లు మారుతున్నారు కానీ ఎంతమందికి మొర చెప్పుకున్న పట్టించుకునే నాధుడే లేదు అని బస్తివాసులు మాట్లాడుకుంటున్నారు.



సూర్య
ఆదివారం 23 జూన్ 2024

జిల్లా అభివృద్ధికి

# సమిష్టిగా కృషి చేస్తున్నాం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**మొదటి పేజీ తరువాయి...**

ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందితో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, బాలింతలు, గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించి రక్తహీనతతో బాధపడుతున్న వారికి అంగన్ వాడి కేంద్రాల ద్వారా సమయానుసారంగా పౌష్టిక ఆహారం అందిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్య పరీక్షలు సకాలంలో నిర్వహించి మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజు ఇంటింటి నుండి తడి చెత్త, పొడి చెత్త లను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించడం జరుగుతుందని, వైకుంఠధామాలు (స్మశాన వాటికలు) లో నీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించి ప్రజా ఉపయోగకరంగా సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. పల్లె ప్రకృతి వనాల ద్వారా వివిధ రకాల మొక్కలను నాటి సంరక్షించడం జరుగుతుందని, గ్రామాలలో క్రీడా రంగాన్ని ప్రోత్సహించే విధంగా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీల పరిధిలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారు చేసే అవకాశం స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించడం జరిగిందని, మహిళలకు స్త్రీ శక్తి ద్వారా వివిధ వ్యాపారాల నిర్వహణకు ఆర్థిక చేయూత అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నందున వాటి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, జోడేఘాట్, మార్లవాయి, చింతల మాదర జలపాతం, గుండాల, మిట్టి జలపాతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ముష్కాన్ బాలి శ్యామ్, కార్తీక్, శ్రీనివాసన్, ఐశ్వర్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబాస్తావారాలపై

## ఎక్సైజ్ పోలీస్ అధికారుల సోదాలు

**వేమనపల్లి, సూర్య మేజర్ న్యూస్**

గుడుంబా స్థావరలపై ఎక్సైజ్ పోలీస్ అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు .ఈ సందర్భంగా నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ మాట్లాడుతూ మండలంలోని బుయ్యారం గ్రామంలో గుడుంబా స్థావరాలపై పోలీస్ మరియు ఎక్సైజ్ జాయింట్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని బుయ్యారం గ్రామంలో 200 బెల్లం పానకం స్వాధీనం చేసి పారవేయడం జరిగిందని తీసిన అమ్మిన వారి పైనకేసులు నమోదు చేయబడతాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళ పై అత్యాచార యత్నం, హత్యయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సాగౌడ్**



**ఖానాపూర్ రూరల్ జూన్ 22 సూర్య మేజర్ న్యూస్**

కడం మండలంలోని పెద్ద బెల్లల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఉప్పర్ గూడంలో ఈనెల 20న గౌడ మహిళ పై అత్యాచార యత్నం,హత్య యత్నం వారి బంధువుల పై హత్య యత్నం జరిగిన సంఘట పై శనివారం ప్రజా సంఘాల నిజ నిర్ధన కమిటీగా వెల్లి భాదిత కుటుంబాలను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సాగౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పురస్తు శంకర్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్, వడ్డెర సంఘం జిల్లా నాయకులు ఓల్లెపు తిరుపతి, మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పంజాల రామా గౌడ్ పాల్గొని మాట్లాడారు పై నాయకులు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కడం మండలంలోని పెద్ద బెల్లల్ గ్రామ పంచాయతీలోని కాలోనికి చెందిన మచ్చా చింటు, మచ్చ ప్రభాకర్, అరికెల ప్రభాకర్, సాగర్, మనోహర్, లతో పాటు మరికొందరు చంటి పిల్ల తల్లి వెంగాల లావణ్య గౌడ్ అనే మహిళ అంగన్వాడీ స్కూల్‌కు కోడి గుడ్ల కోసం వెళ్లుచుండగా పై వ్యక్తులు వెంబడించి మద్యం తాగుతూ గాంజాయి సేవిస్తూ ఉన్న పై వ్యక్తులు మద్యం మత్తులో లావణ్య గౌడ్‌ను వేధించి ఛీరేను లాగుతు బలవంతం చేయడంతో, అటుగా వస్తున్నా ఆటోలో ఉరికి ఎక్కి అంగన్వాడీ కేంద్రానికి చేరుకొని టీచర్, ఆయకు తెలియజేయడం జరిగింది. ఐన మత్తులో ఉన్న పై వ్యక్తులు వెంబడించి టీచర్ సమక్షంలోనే చంటి పిల్ల తల్లి పై మళ్ళీ దాడి చేస్తు అక్కడికి వచ్చిన వారి బంధువులను కొట్టి తీవ్రంగా గాయపర్చి అత్యాచార యత్నం, హత్య యత్నం చేయడంతో లావణ్య గౌడ్ ప్రాణభయంతో వెల్లి చెరువు తుంలో దాక్కోవడం జరిగింది. దాదాపు 1 గంటకు పైగా దాడి చేసి కుటుంబసభ్యులను తీవ్రంగా గాయపర్చారు అక్కడికి పోలీస్‌లు రావడంతో ప్రాణాలతో బయట పడటం జరిగింది. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి అత్యాచార యత్నం, హత్య యత్నం నేరం కింద కేసులు నమోదు చేసి నార్కోటేక్ టెస్టులు చేసి నిందితులను కటింగా శిక్షించి భవిష్యత్తులో ఈలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు. ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మహిళ కమిషన్ కు పిర్యాదు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం వివిధ కుల సంఘాల నాయకులు కొండా మురళి గౌడ్, బొంగోని శేఖర్ గౌడ్, జాగిరి శ్రీనివాస్ గౌడ్, పోడేటి మల్లేశం, కైరం సత్య గౌడ్, రాజేష్, రమేష్, ఆధార్స్ లతో గ్రామ మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## నీటి నిర్వహణ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం

**నిర్మల్ జూన్ 22, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో డ్రీమ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతుల పైన శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రాజెక్ట్ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జల శాఖ,నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఉపాధి హామీ పథకం వారి అనుసంధానంతో ఈ ప్రాజెక్టు నడుస్తోందని అన్నారు. నీరు నిలిచేందుకు పలు రకాల విషయాలపై అవగాహన కల్పించారు.



## స్పదించిన హృదయానికి సలాం

**- ఐఐటి సాధించిన పేదింటి ప్రతిభావంతునికి అండగా నిలిచిన యన్ యస్ యు ఐ అధ్యక్షుడు**

**- 17,500 అలకేషన్ ఫీజు చెల్లింపు.**



**బెల్లంపల్లి టౌన్, జూన్ 22 సూర్య మేజర్ న్యూస్**

చదువుకు పేదతనం ఉండొద్దని చాటాడు యన్ యస్ యు ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఆదర్శ్ వర్ధన్ రాజు. ప్రతిష్టాత్మకమైన ఖరగ్ పూర్ ఐఐటి లో సీటు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ బెల్లంపల్లి విద్యార్థి దుర్గం చరణ్ తేజ్ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నాడని ప్రిన్సిపాల్ ఐనాల సైదులు ద్వారా తెలుసుకొని వెంటనే స్పందించి 17,500 లు అందజేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో చరణ్ తేజ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఐఐటి సీటు సాధించి జాతీయ స్థాయిలో బెల్లంపల్లి సత్తాను చాటడం అభినందనీయమన్నారు. జాతీయస్థాయిలో జేఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్స్ రెండు దశలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపి సీటు సాధించిన విద్యార్థికి పేదరికం వల్ల ఆగిపోకూడదని తక్షణ సహాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిభ గల పేదవారికి ఎప్పుడూ మార్వాడీ యువమంచ్ అండగా యంటుందన్నారు. పేద విద్యార్థుల చదువులో ప్రతిభ చూపి బెల్లంపల్లి ప్రతిష్టనుపెంచితే ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు ఇద్దరూ దూరమైనా మొక్కవోని దీక్షతో అనుకున్న లక్ష్యాన్ని సాధించిన చరణ్ తేజ్ ఎందరికో ఆదర్శం అయ్యాడన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విధ్యనందించడమే కాకుండా ఆర్థికంగా అండగా నిలిచేలా దాతల దృష్టికి తీసుకు పోతున్న సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, అధ్యాపకులను ప్రత్యేకకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎర్ర సువర్ణ, శివ, అధ్యాపకులు నాగిని శ్రీరామ వర్మ,మిట్ట రమేష్,చందా లక్ష్మినారాయణ,కట్ల రవిందర్, వరమని ప్రమోద్ కుమార్,ముద్దసాని శోభ,యండి రఫీ,కిరణ్ , అకెనేపల్లి రాజేష్ తల్లిదండ్రులు ,దుర్గం వెంకటి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**రామకృష్ణాపూర్, జూన్ 21, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో వేంచేసి ఉన్న హరిహర క్షేత్రమైన శ్రీ శ్రీ శ్రీ కోదండ రామాలయంలో శనివారం మూలా నక్షత్రం శ్రీ సరస్వతి దేవి పుట్టిన రోజు సందర్భంగా శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలో భాగంగా పంచామృత అభిషేకం, సహస్ర నామ అర్చన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే ఆలయ ప్రధాన అర్చకులు వేదపండితులు గౌరవనీయులు ఫనిభట్ల అంబా ప్రసాద్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు నూతన విద్యాభ్యాసం చేయించడం జరిగింది. అనంతరం ఆలయానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులందరికి ప్రత్యేక సరస్వతి పూజా కార్యక్రమం నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు,విద్యార్థులు, కోదండ రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఖానాపూర్ డబులు బెడురూమ్ ఇండ్లలో సర్వే నిర్వహించిన డబుల్ బెడ్ రూం అభివృద్ధి కమిటీ

**ఖానాపూర్ రూరల్ జూన్ 22 సూర్య మేజర్ న్యూస్**

అనేక సంవత్సరాల పోరాటా ఫలితంగా ఖానాపూర్ చౌరస్తా వద్ద 400వందల డబులు బెడ్ రూమ్ లు కేటాయించటం జరిగింది లక్కీ డ్రాలో లబ్దిదారులుగా ఉన్నటువంటి వారు వారికి కేటాయించిన ఇండలో 30%నివాసం ఉండటం లేదు నివాసం ఉంటున్నటువంటి వారికి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. శనివారం ఖానాపూర్ డబుల్ బెడ్ రూం అభివృద్ధి కమిటీ ప్రజల సమక్షంలో 400ఇండ్లు తనిఖీ చేయటం జరిగింది. ఈ విచారణలో 30%శాతానికి పైగా ఇండ్లలో ఉండటం లేదు, అనర్హులు కూడా కొందరు ఉన్నట్లు తేలింది. జిల్లా కలెక్టర్ ,మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి



పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని అభివృద్ధి కమిటీ తరుపున కోరుతున్నాం.అలాగే డబులు బెడ్ రూం కాలనిలో అనేక సమస్యలు వున్నాయి, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం చేపట్టాలి, బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి, పాఠశాల అంగన్వాడీ కేంద్రం ,హాస్పిటల్ ,పార్క్ ,మందిరం ,మజీద్ టవర్ పోలీస్ స్టేషన్ డంపింగ్ యార్డ్ కమిటీ హాల్ మరియు స్మశాన వాటిక నిర్మాణం చేపట్టాలని, మినీ వాటర్ ట్యాంక్ తక్షణమే ఏర్పాటు చేసి వాటర్ సమస్య లేకుండా చూడాలని, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా కోసం కనెక్షన్ ఇవ్వాలని, అలాగే సెప్టిక్ ట్యాంక్ సరిపడా లేకపోవటం వల్ల ఇబ్బంది పడుతున్నారు. వెంటనే కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని ,పూర్తి స్థాయి విచారణ తరువాతనే ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాం. ఈ రోజు జరిగిన ప్రజా విచారణ లో భాగంగా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నంది రామయ్య ,ఉపాధ్యక్షులు దాదాబాయ్ ,ప్రధానకార్యదర్శి గోవింద్ నాయకు ,కోశాధికారి కత్తుల శ్రీకాంత్, కమిటీ నాయకులు షేక్ అఖిల్,అప్సర్ ఖాన్ సురేష్,నర్సయ్య , వర్మ సాయిచరణ్ గోరెబాయ్, వడ్లలచ్చన్న భూమక్క, మహబూబ్ ,ఫెరోస్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ చౌక్‌లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్**

రైతు సంక్షేమం కోసం తెలంగాణలోని రేవంత్ సర్కార్ కృషి చేస్తుందని,ఏకకాలంలో రూ. రెండు లక్షలు రుణమాఫీతో ఇది రుజువయ్యిందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తామని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరిఫ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని గాంధీ చౌక్ లో కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అయన మాట్లాడుతూ.. గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నపుడు దేశ వ్యాప్తంగా రూ.60 వేల కోట్లు రైతు రుణాలు మాఫీ చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాతి అన్నారు. రైతు రుణమాఫీ పై మంత్రి మండలిలో నిర్ణయం తీసుకోవడం చాలా సాహసోపేతమైన చర్య అన్నారు. రైతుల కు రెండు లక్షల రుణమాఫీ చేయడం వలన అప్పులో కూరుకున్న రైతులు మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఎన్నికలలో ఇచ్చిన హామీ రైతులకు రుణమాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో .., మండల అధ్యక్షుడు పింగళి రమేష్, ఎంపీపీ అన్నం మంగ, చిన్నన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్, విజయ్, రాజన్న, లింగన్న, రాజు, దేవా, నాగార్జున, బాణాల రమేష్, సూరం రాజమౌళి. కోలా నాగార్జున. కార్యకర్తలు పాల్గొన్నారు.



## గడ్డం కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు, అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

### - మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి పీక లక్ష్మణ్.

**బెల్లంపల్లి, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**

చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆయన కుమారుడు ఎంపీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బెల్లం అశోక్ అనే సింగరేణి కార్మికుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాసిపేట్ పోలీస్ స్టేషన్ లో ఈరోజు ఫిర్యాదు చేయడం జరిగింది. సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలంపై ఎమ్మెల్యే వివేక్



వెంకటస్వామి ఎలాంటి స్టేట్మెంట్ ఇవ్వలేదని బెల్లం అశోక్ అవగాహన రాహిత్యంతో అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మిడిమిడి జ్ఞానంతో గడ్డం కుటుంబం పై అనుచిత వ్యాఖ్యలు, అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు అన్నారు. మళ్లీ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దూడపాక బలరాం, ఎరుకల శ్రీనివాస్, భూకాల రంజిత్ కుమార్ (మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి) పీక లక్ష్మణ్, కాపురపు కిరణ్ కుమార్, ఎమ్ ఏ. సాదిక్, పెరమళ్ళ అజయ్, చొప్పరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్లో సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ ఉచిత కోచింగ్

### - జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 జూన్ సూర్య మేజర్ న్యూస్**

షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీ సర్కిల్ హైదరాబాద్ నందు సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ ఉచిత కోచింగ్ కోసం అర్హులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ (బీసీ–ఈ)తో పాటు దివ్యాంగులైన అభ్యర్థులు ఈ నెల 17 నుండి 10.07.2024 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. వంద మంది అభ్యర్థుల ఎంపిక కొరకు 21.07.2024న ప్రవేశ పరీక్ష ఉంటుందని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు పదినెలల రెసిడెన్షియల్ ఉచిత కోచింగ్ ఉ ంటుందన్నారు. ఇతర వివరాలకు http://tsstudycircle.co.in వెబ్సైట్ను సందర్శించవచ్చునని సూచించారు.

## కొబ్బరి సాగుపై అవగాహనా సదస్సు

### - ఐటీడీఏ ప్రాజెక్టు ఉద్యానవన అధికారి సందీప్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 జూన్ సూర్య మేజర్ న్యూస్**

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఆదేశాల ప్రకారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని రైతువేదికలో ఈ నెల 25న కొబ్బరి సాగుపై అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ఉద్యానవన శాఖ అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొబ్బరి అభివృద్ధి సంస్థ- విజయవాడ, ఐటీడీఏ–ఉట్నూరు ఆధ్వర్యంలో ఈ రైతు అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో కొబ్బరి సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, పంట సాగుకు రాయితీలు, సాగు విధానాల గురించి సంబంధిత శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని కొబ్బరి సాగుపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకుని, మెలకువలు తెలుసుకోవాలన్నారు. ఆసిఫాబాద్ జిల్లా మారుమూల, గ్రామీణ, గిరిజన ప్రాంతంలో కార్యక్రమం నిర్వహించాలనే ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సూచనతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొబ్బరి అభివృద్ధి సంస్థ, ఐటీడీఏ అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొంటారని అన్నారు.

## ఐఐటి సీటు సాధించిన పేదింటి బిడ్డకు అండగా నిలిచిన బెల్లంపల్లి ఏసీపి

### - ఘనంగా సత్కరించి 5వేల నగదు అందజేత



**బెల్లంపల్లి, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**

అత్యంత ప్రతిష్టాత్మకమైన ఖరగ్ పూర్ ఐఐటిలో సీటు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ బెల్లంపల్లి విద్యార్థి దుర్గం చరణ్ తేజ్ కు బెల్లంపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏ సి పి) ఎ.రవికుమార్ నేనున్నానంటూ అండగా నిలిచారు. జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ నిర్వహించిన మొదటి రౌండ్ కౌన్సిలింగ్ లో చరణ్ తేజ్ ఈ సీటు సాధించగా ఫీజు కట్టలేనికి స్థితిని ప్రిన్సిపల్ ఐనాల సైదులు ద్వారా తెలుసుకొని బెల్లంపల్లి ఏసీపీ విద్యార్థికి 5వేల రూపాయలు అందజేశారు.

## బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఉచిత శిక్షణ..జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ రెడ్డి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 జూన్ సూర్య మేజర్ న్యూస్**

బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ –2025 (ప్రిలిమ్స్, మెయిన్స్) పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన బీసీ కులాల అభ్యర్థులు ఈనెల 19 నుంచి జూలై 3 వరకు ఆన్లైన్ వెబ్సైట్ www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. సందేహాల నివృత్తికి 040–24071178 ను సంప్రదించాలని తెలిపారు. శిక్షణా తరగతులు జూలై 18 నుండి ప్రారంభమై 2025 ఏప్రిల్ 18 వరకు కొనసాగుతాయని తెలిపారు. మొత్తం 150 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనుండగా, అందులో 100 మందిని 2024 జూలై 7న నిర్వహించే ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. 50 మంది అభ్యర్థులను ఇంతకుముందు యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని తీసుకోనున్నట్లు తెలిపారు. వారు సంబంధిత పత్రాలతో జూలై 3 లోగా టీజీబీసీ స్టడీ సర్కిల్ లక్ష్మీ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్– 500059 చిరునామాలో దరఖాస్తు సమర్పించాలని అన్నారు. ఉచిత శిక్షణకు ఎంపికయిన అభ్యర్థులకు వసతి, భోజన, రవాణా సదుపాయం కోసం నెలకు ఐదువేల రూపాయలు, బుక్ఫండ్ నిమిత్తం మరో ఐదువేల రూపాయలు ఇవ్వనున్నట్లు చెప్పారు. గ్రంథాలయ సదుపాయం కూడా ఉంటుందన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు

**బోథ్, జూన్ 22,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యని వారి చాంబర్లో ప్రత్యేకంగా కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.సిరిసిల్ల రాజయ్యకి జిల్లాతో ఉన్న అనుబంధాన్ని,గత స్మృతులను, గోర్ల రాజు యాదవ్ సర్పంచ్గా ఉన్నప్పుడు ఇక్కడ చేసిన అభివృద్ధి పనులనుగుర్తుకు తెచ్చుకున్నారు. బోథ్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు మంజూరు అయ్యేవిధంగా చొరవచూపాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కోరం కోటేశ్వర్, పిఏసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐఐటిసీటు సాధించిన చరణ్ తేజ్ ను అక్కున చేర్చుకున్న మార్వాడీ యువమంచ్

**- పేదింటి బిడ్డకు అండగా నిలిచి రూ,, 17,500 ఫీజు చెల్లింపు**

**బెల్లంపల్లి, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**
దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఖరగ్ పూర్ ఐఐటిలో సీటు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ బెల్లంపల్లి విద్యార్థి దుర్గం చరణ్ తేజ్ కు బెల్లంపల్లి మార్వాడీ యువ మంచ్ అక్కున చేర్చుకొని ఆర్థికంగా అండగా నిలిచి ఆదర్శంగా నిలిచారు.జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ నిర్వహించిన మొదటి రౌండ్ కౌన్సిలింగ్ లో చరణ్ తేజ్ ఈ సీటు సాధించగా ఫీజు కట్టలేనికి స్థితిని ప్రిన్సిపల్ ఐనాల సైదులు ద్వారా



తెలుసుకొని ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చారు. జాతీయస్థాయిలో జేఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్స్ రెండు దశలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపి సీటు సాధించిన విద్యార్థికి పేదరికం వల్ల ఆగిపోకూడదని తక్షణ సహాయం చేస్తున్నట్లు వారు తెలిపారు.శనివారం సిఓఈ.లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చరణ్ తేజ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిభ గల పేదవారికి ఎప్పుడూ మార్వాడీ యువమంచ్ అండగా ఉంటుందన్నారు. పేద విద్యార్థుల చదువులో ప్రతిభ చూపి బెల్లంపల్లి ప్రతిష్టను పెంచితే ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు ఇద్దరూ దూరమైనా మొక్కవోని దీక్షతో అనుకున్న లక్ష్యాన్ని సాధించిన చరణ్ తేజ్ ఎందరికో ఆదర్శం అయ్యాడన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే కాకుండా ఆర్థికంగా అండగా నిలిచేలా దాతల దృష్టికి తీసుకుపోతున్న సి ఓ ఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, పేరెంట్స్ కమిటీ గౌరవ అధ్యక్షులు తిరుపతి లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ యువ మంచ్ అధ్యక్షులు అజయ్ లోయ,కృష్ణ కాంత్ సోని,అరవింద్ అగర్వాల్,వికాస్ దేవ్,పేరెంట్స్ కమిటీ గౌరవ అధ్యక్షులు దాగం తిరుపతి, అధ్యాపకులు నాగిని శ్రీరామ వర్మ,మిట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణ్ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్.**
మండలంలోని తన నివాసంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఒక లక్ష ఒక వంద పదహారు ( 100116) చొప్పున,53 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే అనిల్ జా దవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కెసిఆర్ తెలంగాణ కానుకగా పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంతోష్ రెడ్డి ఎంపీపీ రాథోడ్ సజన్ నానక్ సింగ్ ఎలేటి రవీందర్ రెడ్డి పండరి వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి శివారెడ్డి డాక్టర్ జహీర్ ప్రజలు తదితరులు ఉన్నారు.





**స్కూల్ బస్ లను**

## తప్పనిసరిగా కండిషన్‌లో ఉంచాలి

**- నిబంధనలు ఉల్లంఘించిన,నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్.**

**మంచిర్యాల టౌన్, జూన్ 22,సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె నరేష్ కుమార్ శనివారం మంచిర్యాల పట్టణం లోని కార్మల్ స్కూల్,పలు ప్రైవేట్ స్కూల్ బస్ లను తనిఖీ చేసి డ్రైవర్స్ కు అవగాహనా కలిపించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పిల్లలను తీసుకెళ్లే వెహికిల్స్ కు తప్పనిసరిగా కండిషన్‌లో ఉంచుకోవాలని, ఫిట్నెస్, ఇన్సూరెన్స్,



పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్,ఫయర్ సేఫ్టీ కిట్,ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్నీ తప్పనిసరిగా ఉండాలని, స్కూలు బస్సులను నడిపే డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్? వేసుకోవాలి అని అన్నారు. ఇన్సూరెన్స్,పర్మిట్,అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి అనుమతులు,పత్రాలు లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని సూచించారు.

### కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి ని సన్మానించిన టీఎన్జీవో నాయకులు



**మంచిర్యాల టౌన్, జూన్ 22,సూర్య మేజర్ న్యూస్ :**
కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపి,ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్యదర్శి భూముల రామ్మోహన్,రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి అనుముల సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

### బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కు ఎంపికైన పెంబి విద్యార్థి రితీష్

**పెంబి ,జూన్22,సూర్య మేజర్ న్యూస్ :**



నిర్మల్ జిల్లాలోని 20 24-25 విద్యా సంవత్సరంలో అండర్ బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బెస్ట్ అవైలబుల్ స్కూల్ కు పెంబి మండల కేంద్రం ము నకు చెందిన దాసరి రిషి త్ ఎంపిక కావడం జరిగింది నిర్మల్ లోని రవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఐదవ తరగతిలో రిషిత్ ప్రవేశం పొందారు బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు ఎంపిక కావడంతో రిషిత్ కు పోషకులు గ్రామస్తులు అభినందించారు.

**షీ టీమ్స్, మహిళల పై నేరాలు,**

## సైబర్ నేరాలపై అవగాహన



**నస్పూర్, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేరళ మోడల్ స్కూల్లో శనివారం విద్యార్థులకు చట్టాలపై, షీ టీమ్స్ లపై రక్షణ, సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ, సైబర్ క్రైమ్, డయాల్ 100 లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ మహిళల రక్షణ, భద్రత సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ గురించి పోలీసులు, షీ టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, వరకట్నం చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలు, మహిళలను ఇబ్బందులకు గురి చేసేవారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత దగ్గరై సేవలు అందిస్తున్నామని ఏదైనా సమస్య ఉంటే డయల్ 100 కాల్ చేయాలని, స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లైంగికంగా వేధించటం, వెనకబడటం ఇటువంటి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైంగిక వేధిస్తే ఎవరైనా భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కొత్త వారిని గుడ్డిగా నమ్మవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక దురాచారాల నిర్మూలన, గ్రామీణ వాతావరణ విశిష్టత, కుటుంబ అనుబంధాలు, సైబర్ నేరాలపై, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ డయాల్ 1930 పై, అవగాహన కల్పించారు. మహిళల గురించి ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. ట్రాఫిక్ నియమాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో శ్రీరాంపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి - విద్యార్థి సంఘాల జేఏసీ

**మంచిర్యాల టౌన్,జూన్22,సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో శనివారం కార్పొరేట్ పాఠశాల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం ఫీజులను పెంచుతూ తల్లిదండ్రులను దోపిడి చేస్తున్నాయని,దానికి తోడు పుస్తకాలు, స్టేషనరీ, దుస్తులను విక్రయిస్తూ అదనపు భారాన్ని మోపుతున్నారని అన్నారు.కార్పొరేట్ పాఠశాలల దోపిడీ పూర్తిగా అధికారుల కనుసన్నల్లోని జరుగుతుందని,విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడమే దీనికి నిదర్శనమని అన్నారు.ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న ఫీజుల పై,పుస్తకాల ధరలపై నియంత్రణ చట్టం చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్నటువంటి మండలాలకు ఎంఈఓ లను నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్,కన్వీనర్ జుమ్మిడి గోపాల్,వివిధ సంఘాల నాయకులు ఆదర్శ వర్ధన్ రాజు,బచ్చలి ప్రవీణ్,ఇందల్ రాథోడ్,బడికల శ్రావణ్,చేరాల వంశీ,రేగుంట క్రాంతి,దగ్గుల మధు,పూరెళ్ళ నితీష్,ఆవునూరి ప్రసాద్,బచ్చల రమేష్,వేణు లు పాల్గొన్నారు.



## జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్



**నిర్మల్ జూన్ 22, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా జడ్జి కే. కరుణకుమార్‌ను కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా కోర్టు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమొక్కను అందజేశారు. అనంతరం కలెక్టర్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా, జిల్లా అభివృద్ధి విషయంలో తన వంతు కృషి ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## అంబేద్కర్ జాతీయ అవార్డు కు ఎంపికైన సామాజిక కార్యకర్త బన్న లక్ష్మన్ దాస్

**కాసిపేట,జూన్ 22, సూర్య మేజర్ న్యూస్**



మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త బన్న లక్ష్మన్ దాస్ కు బహుజన సాహిత్య అకాడమీ వారిచే అంబేద్కర్ జాతీయ అవార్డు కు ఎంపిక చేశారు. జాతీయ అవార్డుకు ఎంపికైన బన్న లక్ష్మన్ దాస్ కు హైదరాబాద్ లో నియామక పత్రాలను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు, అకాడమీ ఫౌండర్ డాక్టర్ నల్లా రాధ కృష్ణ అందించారు. జూన్ 25 న హైదరాబాద్ లో 7వ జాతీయ సదస్సు లో అవార్డ్ ను ప్రదానం చేయనున్నట్లు వారు తెలియ చేశారు.విద్యా వ్యాప్తికి,ఈచ్ వన్ టీచ్ టెన్ కార్యక్రమం,హరితహారం,పర్యావరణ పరిరక్షణ,సామాజిక అంశాలపై కృషి చేసినందుకుగాను అవార్డు ను ఇవ్వనున్నట్లు తెలిపారు.బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ,వివిధ రాజకీయ పార్టీల నేతలు, కార్మిక సంఘాల నాయకులు,ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**మందమర్రి టౌన్, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణ మాఫీ పై మండలి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. శనివారం పట్టణంలోని ఐఎన్టియూసీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ల చిత్రపఠాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ అమలు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిపిన కేబినెట్ సమావేశంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడానికి నిర్ణయించడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 8 నెలల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఖచ్చితంగా నెరవేస్తుందని, సోనియాగాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలని, అలాగే రాహుల్ గాంధీ వరంగల్ లో రైతు డిక్లరేషన్ ప్రకటన చేశారని వారు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో 6 గ్యారంటేలను కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు కనకంరాజు, పట్టణ యువజన అధ్యక్షులు ఎండి నయీమ్, యువజన కాంగ్రెస్ నాయకులు మహంత్ అర్జున్, వడ్లూరి సునీల్ కుమార్, మంకు రమేష్, బూడిద శంకర్, జమాల్పూరి నర్సోజి, అందుగుల లక్ష్మణ్, జావిద్ ఖాన్, ఇసాక్, అంజి, రాజేష్, ఆకుదారి శ్రీనివాస్, సజ్జు, వీరన్న, శ్రీనివాస్, సునార్కర్ రాంబాబు, మూడారపు శేఖర్, సాగర్, రాజేష్, కవిత, మహేశ్వరి, సాయి, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### నీట్ ప్రవేశ పరీక్షలో అక్రమాలపై

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### - సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్

**మందమర్రి టౌన్, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్.**

నీట్ ప్రవేశ పరీక్షలో అక్రమాలపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపి, నీట్ పరీక్ష మరల నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో




మాట్లాడుతూ పేపర్ లీకేజీ అయ్యిందని వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం, ఎన్డిఏ విచారణ చేపట్టకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇంటిని ముట్టడించిన విద్యార్థి యువజన నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించి కేంద్ర విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని, అలాగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పై దాడికి పాల్పడిన పోలీసులను సస్పెండ్ చేయాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక, సైద్ధాంతిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.

**మంచిర్యాల టౌన్, జూన్ 22,సూర్య మేజర్ న్యూస్ :**

ఈనెల 25 నుండి 27 వరకు కరీంనగర్ లో జరుగు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని శనివారం మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో కరపత్రాల విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామెర దుర్గారాజ్, ఏఐఎస్ఎఫ్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్,కో కన్వీనర్ జీలకర్ర సిద్ధార్థ్,మాట్లాడుతూ ఈ శిక్షణ



తరగతులకు ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ విక్కీ మహేసారి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు,హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ విద్యలో కాషాయకరణ మతోన్మాదానికి వ్యతిరేకంగా విద్యార్థి లోకం సిద్ధంగా ఉండాలని సమ సమాజ స్థాపన లక్ష్యంగా విద్యార్థులు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.

## మండలంలో వాహనాల తనిఖీ

**కాసిపేట,జూన్ 22, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. మండలంలోని యాప గ్రామంలో శనివారం రాత్రి ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. మోటర్ సైకిళ్ళు,ఆటోలు,కార్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటుపడాలి

### - జిఎం ఏ మనోహర్

**మందమర్రి టౌన్, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్.**

కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో ఉద్యోగం పొందిన నూతన కార్మికులు సంస్థ అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందించాలని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ సూచించారు. శనివారం స్థానిక జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో 24మందికి ఉద్యోగ నియామక పత్రాలను జిఎం అందజేశారు. ఈ సందర్భంగా



జిఎం మనోహర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం దొరకడం అదృష్టమని, లభించిన ఉద్యోగంతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఏరియాలో ఇప్పటివరకు 1830 మంది వారసులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని ప్రదేశాలు, పని సమయాలు భిన్నంగా ఉంటాయని, విధులకు గైర్హాజరైతే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని సూచించారు. క్రమశిక్షణతో తమ ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ సంస్థలో కష్టపడి పనిచేసిన వారికి జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగే అవకాశం ఉన్న ఏకైక సంస్థ సింగరేణి సంస్థ అని, కష్టపడి పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని జిఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడీశ్వర్, ఏరియా డివైపిఎం లు మైత్రేయ బంధు, సత్య బోస్, పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ని కలిసిన బీజేపీ నాయకులు




**నిర్మల్ జూన్ 22 సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర మంత్రిగా నియమితులైన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని శనివారం నిర్మల్ జిల్లా బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నాయకులు అయ్యాన్నగారి భూమయ్య, సమా రాజేశ్వర్ రెడ్డి, నారాయణ్ రెడ్డి, గంగారెడ్డి, రవి పాండే, గోపాల్ సర్డ, తాడేవార్ సాయినాథ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల నాయకులను విడుదల చేయండి

**నిర్మల్ జూన్ 22, సూర్య మేజర్ న్యూస్**

నీట్ పరీక్షలను మళ్లీ నిర్వహించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని పిడిఎస్ యు నిర్మల్ జిల్లాధ్యక్షుడు వాగ్మారే మహేందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలతో విద్యార్థులంతా రోడ్డెక్కితే ప్రధాని మోడీ కేంద్రమంత్రులు మౌనంగా ఉండడం విడ్డూరమన్నారు. అరెస్టైన విద్యార్థి సంఘాల నాయకులను విడుదల చేయాలని కోరారు.



సూర్య



## మహిళా శక్తి అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు,జూన్22,సూర్య మేజర్ న్యూస్ :**

మహిళలను ఆర్ధికంగా మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసి లక్ష్యాన్ని సాధించేందుకు వీలుగా



సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అధికారులకు తెలిపారు.శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వార చేపడుతున్న నిర్మాణ పనులు,మహిళా శక్తి కార్యక్రమాల పై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి లక్ష్యంతో వచ్చే ఐదేళ్ళలో మహిళలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా శక్తి ద్వారా 15 రకాల కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు.అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టుపనిని వారికే అప్పగించిందని మహిళా శక్తి క్రింద మైక్రో ఎంట్రప్రెన్యూర్స్, కుట్టు కేంద్రాలు, పాడి పశువులు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ,పౌల్ట్రీ మథర్ యూనిట్స్, సంచార మత్స్య విక్రయ ఔట్ లెట్లు, మిల్క్ పార్లర్స్, మీసేవ, ఈవెంట్ మేనేజ్మెంట్, మహిళా క్యాంటీన్లు,ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్,ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్స్,కస్టం హైరింగ్ కేంద్రాలు వంటి 15 రకాల కార్యకలాపాలు చేపట్టుటకు మండలాల వారీగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఇట్టి కార్యాచరణ ప్రకారం వివిధ మండలాలలో గల మహిళా సమాఖ్యలోని స్వయం సహాయక సంఘాల ద్వారా వివిధ యూనిట్లు నెలకొల్పడమే లక్ష్యంగా ఇప్పటి నుండే కార్యాచరణకు శ్రీకారం చుట్టాలని సూచించారు.రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేస్తున్న శిక్షణ తరగతులకు ఔత్సాహికులైన క్రియాశీలక మహిళా సంఘాల సభ్యులను ఎంపిక చేయాలని అన్నారు.అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వార చేపడుతున్న నిర్మాణ పనుల పై ఆరాతీసి ఈ నెల 30వ తేదీ లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.నాణ్యతా ప్రమాణాలు పాటించి, ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.మండలాల వారిగా పురోగతిని అడిగి తెలుసుకుని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ. సాయన్న, ఎస్ఈ.ఎన్పిడిసిఎల్, ఎల్డిఎం.,ాడిఏహెచ్ఓ,, డిపిఓ,, ఇూూ, డిపిఎం,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో అడ్మిషన్లకై దరఖాస్తు చేసుకోవాలి

**కాసిపేట, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 6, 8, 9, 10 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆఫ్ లైన్ ద్వారా అప్లికేషన్లను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతి , ఎనిమిది ,తొమ్మిది ,పది తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొరకుప్రవేశ పరీక్ష నిర్వహించి అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందనీ ,కాబట్టి కాసిపేట మండల విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్లో ఆఫ్ లైన్ ద్వారా జూన్ 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని , ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## సైబర్ నేరాలు, చెడు అలవాట్ల పై అవగాహన

**కాసిపేట, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి స్థానిక ప్రజలకు, యువతకు సిసి కెమెరాల ఆవశ్యకత, సైబర్ నేరాలపై, చెడు అలవాట్ల పై పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ఆంజనేయులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూనేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. అందరు సీసీ



కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చుని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఏదైనా నేర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి ఉపయోగపడుతుంది అన్నారు.ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ఫ్రీ నంబర్కు డయల్ చేయాలన్నారు. ఏదైనా సమస్య ఉన్న, అపరిచిత వ్యక్తులు కనిపించిన, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన స్థానిక పోలీసు అధికారులకు లేదా డైల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెన్నూరు పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, ఆత్మ విశ్వాసం, చెడు అలవాట్లుపై చైతన్య పరిచేందుకు అవగాహన

**చెన్నూర్,జూన్ 22 ,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ, సైబర్ మోసాలపై, ఆత్మ విశ్వాసం,చైతన్య పరిచేందుకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాల మేరకు శనివారం మంచిర్యాల జోన్ చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న ముస్సి హై స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై, ఉమెన్ సేఫ్టీ, ఆత్మవిశ్వాసం, ట్రాఫిక్ రూల్స్ పై ఎస్ఐ శ్వేత ఆధ్వర్యంలో అవగాహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎస్ఐ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించాలంటే ఆత్మ విశ్వాసం ఉండాలి.ఏదైనా సాధించగలనన్న నమ్మకం,కష్టపడే తత్వం ఉండాలి.ప్రతి ఒక్కరు వారి స్వంత వ్యక్తిత్వం, సొంత లక్ష్యంతో ఓడిపోతామేమో అన్న భయం వీడి మన ప్రయత్నంతో విజయం సాదించాలి కాని చిన్న చిన్న విషయాలకు కుంగిపోయి,బాధపడి ఆత్మహత్యలకు పాలపడకూడదని,భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఉమెన్ సేఫ్టీ, పోలీస్ ,షీ టీమ్స్ ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని,చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు సూచించారు.ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని,మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని,పరీక్షలు ముగిసిన తరువాత తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు,బంధువులకు,చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్ సేఫ్టీ లపై అవగాహనా ఉండాలని,మి తల్లితండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని,రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు.

## ఆన్ లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### - కాసిపేట ఏఎస్ఐ బూర రవీందర్

### - ఆన్ లైన్ మోసాలపై అవగాహన సదస్సు

**కాసిపేట, జూన్ 22 , సూర్య మేజర్ న్యూస్**

ఆన్ లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కాసిపేట ఏఎస్ఐ బూర రవీందర్ సూచించారు. శనివారం కాసిపేట మండల కేంద్రంలో సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన



సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, క్రెడిట్ కార్డ్స్ సంబంధిత మోసాలు, ఇన్వెస్ట్మెంట్ మోసాలు, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, లోన్ యాప్ లు, ఓటీపీ, సైబర్ క్రైమ్ పోర్టల్, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 పై వివరించారు. ఆన్ లైన్ మోసాలపై అడ్డుకట్ట వేసే విధాన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ బూర రవీందర్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే www.cybercrime.gov.in నందు రిపోర్ట్ చేయాలని, 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజేందర్, రాజు, రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీస్ నైట్ హాల్ట్

**కాసిపేట, జూన్ 22 ,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాలెగూడ గ్రామంలో ఎస్ఐ ఆంజనేయులు,పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్ఐ గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా మెలగాలన్నారు. ఘర్షణలకు పాల్పడకుండా స్నేహ భావం తో ఉండాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు. యువతను ఉద్దేశిస్తూ గంజాయి , ఇతర ఆసాంఘిక కార్యక్రమాల జోలికి పోయి యువత తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి రవాణా అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థులు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా యవత అసాంఘిక కార్యకలాపాలపైపు పెడదారి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గ్రామస్తులకు వివరించారు, గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాట్ల ఆవశ్యకత వివరించారు. జైలు నుంచి విడుదలై వచ్చిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టడంతోపాటు స్థానికేతరులపై నిఘా ఉంచడం జరుగుతుందనీ, గ్రామాల్లోకి ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ కి సమాచారం సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. కార్యక్రమంలో పోలీసులు,గ్రాం ప్రజలు పాల్గొన్నారు.

